ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 10.07.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఖమ్మం జిల్లా, జగన్నాథపురంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి కోట్లకు పైగా రైతు భరోసా నిధులను విడుదల చేశారు.
2. ఆషాఢ బోనాల జాతరను పురస్కరించుకుని గోల్కొండ కోటలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ లౌకిక స్ఫూర్తిని మంత్రి కొనియాడారు.
3. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా రంగానికి పెద్దపీట వే సిందని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
4. 2024–25 సంవత్సరానికి అత్యుత్తమ గనుల ఎంపికలో సింగరేణికి చెందిన ఐదు గనులు 5-స్టార్ రేటింగ్ సాధించాయి.

**CM:**

ఖమ్మం జిల్లా, జగన్నాథపురంలో జరిగిన భారీ "రైతు ఆశీర్వాద సభ"కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... తన రాజకీయ ఎదుగుదలకు ఖమ్మం జిల్లా గుండెకాయ వంటిదని కొనియాడారు. ఈ వేదిక నుంచి వెయ్యి కోట్ల రూపాయలకు పైగా రైతు భరోసా నిధులను 1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా విడుదల చేయడంతో పాటు, డిజిటల్ ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్‌ను పంపిణీ చేశారు.

బైట్ ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2023 జులైలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతోనే రాష్ట్రంలో రాజకీయ మార్పునకు తొలి అడుగు పడిందని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఈ సభకు

తరలివచ్చిన భారీ జనసందోహాన్ని చూస్తుంటే , బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా తిరస్కరించాలనే ప్రజల సంకల్పం ఇప్పటికీ బలంగా ఉందని స్పష్టమవుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

PTC/KMM

**BHATTI:**

మహిళా సాధికారత కోసం ఐదేళ్లలో 1 లక్ష కోట్లు కేటాయించడంతో పాటు, 67 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రైతు ఆశీర్వాద సభ వేదికగా, ఈరోజు 9 ఎకరాల నుండి 54 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు సైతం వెయ్యి కోట్లకు పైగా రైతు భరోసా నిధులను విడుదల చేసినట్లు వెల్లడించారు.

బైట్ ... భట్టి విక్రమార్క

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజా సంక్షేమానికి, రైతు శ్రేయస్సుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే 71 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 20 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారు.

PTC/KMM

**BONALU:**

ఆషాఢ బోనాల జాతరను పురస్కరించుకుని గోల్కొండ కోటలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 16 నుండి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలు హైదరాబాద్ నగర లౌకిక స్ఫూర్తికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖలతో పాటు ఇతర అన్ని ప్రభుత్వ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ , పార్కింగ్ వసతులు , బారికేడ్ల ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా , ముందస్తు పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్పష్టం

చేశారు. ముఖ్యంగా మొబైల్ శౌచాలయాలు , తాగునీటి కేంద్రాల ఏర్పాటుతో పాటు 108 అంబులెన్స్ సేవలతో 24 గంటలూ అందుబాటులో ఉండే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బోనాల పండుగకు సంబంధించిన పోస్టర్లు , బ్రోచర్‌లను మంత్రి విడుదల చేశారు.

DESK

**SANJAY JAJU:**

పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈరోజు సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేయడం , పెట్టుబడులను ఆకర్షించడం , పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడంపై ఈ సమావేశంలో చర్చించారు. నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ , జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీ, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ వంటి ప్రాజెక్టుల పురోగతిని ఆయన సమీక్షించారు.

DESK

**KALESHWARAM:**

తాను ఇతరులు రాసిచ్చిన స్క్రిప్ట్ ల ఆధారంగా మాట్లాడనని , సొంత అవగాహనతోనే మాట్లాడతానని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తనపై వస్తున్న విమర్శలను కొట్టిపారేస్తూ , ప్రజల జీవితాలతో ఆడుకోవద్దని రాజకీయ నాయకులకు హితవు పలికారు. నీటి వివక్షపై తాను సుదీర్ఘకాలంగా పోరాడుతున్నానని గుర్తుచేసిన ఈటెల, ఎల్ నినో హెచ్చరికలు ఉన్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని విమర్శించారు.

DESK

**BANDI**

చెరువును ఆక్రమించి నిర్మించినప్పటికీ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీని హైడ్రా కూల్చివేతల నుండి ప్రభుత్వం రక్షిస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా మంత్రి విమర్శలు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం చెరువుల పూర్తి స్థాయి నీటి మట్టం సరిహద్దులను మార్చడాన్ని సంజయ్ తీవ్రంగా ఖండించారు.

DESK

**SATAVAHANA**

సిద్దిపేట జిల్లా , హుస్నాబాద్ మండలం , ఉమ్మాపూర్ గ్రామంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ... విద్యార్థుల వసతి కోసం 15 కోట్ల రూపాయల తో హాస్టల్ భవనాల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని , ఈ నిర్మాణ పనులను ఏడాది లోపు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ ఇంజనీరింగ్ , లా, ఫార్మసీ కళాశాలలను మంజూరు చేసిందని మంత్రి గుర్తు చేశారు. వీటితో పాటు యువతకు సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచేందుకు ఇక్కడ అడ్వాన్స్ డ్ ట్రైనింగ్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

DESK

**KTR:**

హైదరాబాద్, కొండాపూర్‌లో సెమీకండక్టర్ సంస్థ కాండో 'ఏ' కి చెందిన ఇండియా చిప్ డిజైన్ ప్రధాన కార్యాలయాన్ని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రారంభించారు. ఈ సరికొత్త అత్యాధునిక కేంద్రం అడ్వాన్స్‌డ్ సెమీకండక్టర్ డిజైన్, హై-స్పీడ్ కనెక్టివిటీ, నెక్స్ట్ జనరేషన్ ఏఐ సిస్టమ్స్ కు కీలకమైన ఇంజనీరింగ్ హబ్‌గా సేవలందించనుంది.

DESK

**SCCL:**

కేంద్ర బొగ్గు శాఖ ప్రకటించిన 2024 –25 అత్యుత్తమ గనుల ఎంపికలో సింగరేణికి చెందిన ఐదు గనులు 5-స్టార్ రేటింగ్ సాధించినట్లు సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. మంచిర్యాల జిల్లా లోని ఆర్.కె. న్యూటెక్, ఆర్.కె.-6, ఖైరిగూడ ఓపెన్‌కాస్ట్ గనులు ఉన్నాయి . దేశ వ్యాప్తంగా 50 గనులు మాత్రమే 5-స్టార్ రేటింగ్‌కు ఎంపిక వగా, అందు లో 5 గనులు సింగరేణివే కావడం విశేషం.

PTC, MNCL

**NIRMAL:**

గ్రామాల పారిశుద్ధ్య నిర్వహణలో సర్పంచ్ ల పాత్ర కీలకమని నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు ముధోల్ మండలం , తరోడ గ్రామంలో గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులు , పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

PTC/ NRML

**PACS:**

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ( **PACS**) నూతన పాలకవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఈరోజు నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై నూతన అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

PTC/YB

**YADADRI:**

యాదాద్రి భువనగిరి జిల్లా, గూడూరు గ్రామంలో 2 కోట్ల 75 లక్షల వ్యయంతో 2,500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గల నూతన మార్కెట్ గోదాం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కుంభం

అనిల్ కుమార్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

PTC/ YB

**YUVA BHARAT:**

కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న మై భారత్ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాలో వాలంటీర్లను నియమించనున్నట్లు జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వయస్సు 18 నుండి 29 సంవత్సరాల మధ్య ఉండాల ని, ఎంపికైన వారికి రెండు సంవత్సరాల కాలానికి నెలకు 5 వేల రూపాయల చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని తెలిపారు.

PTC/MDK

**గరిమ అగర్వాల్**

ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని , దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 10th July, 2026**

**MSV:HR (Released at 15:52) PAGE NO: 01**

**SANJAY JAJU:** Chief Secretary Sanjay Jaju chaired a review meeting with senior Industries and Commerce Department officials at the Secretariat to assess major industrial infrastructure projects like Bharat Future City, Zaheerabad Industrial City, and Kakatiya Mega Textile Park. He emphasized positioning Telangana as a preferred investment destination by providing world-class infrastructure to attract domestic and global investments and generate youth employment. Jaju directed officials to ensure timely project execution and seamless inter-departmental coordination. DESK 7

**SATAVAHANA:** Ministers Ponnam Prabhakar and Vivek Venkataswamy performed the ground-breaking ceremony for Satavahana University Engineering

College buildings in Ummapur, Husnabad. Minister Prabhakar stated that administrative approval of ₹15 crore was granted for hostel buildings, aiming for completion within a year. He highlighted that the current government sanctioned engineering, law, and pharmacy colleges, alongside setting up an Advanced Training Centre (ATC) to enhance technical education and employment opportunities in the region. DESK 7

**YADADRI:** Bhongir MLA Kumbham Anil Kumar Reddy laid the foundation stone for a new market godown worth ₹2.75 crores in Gudur village, Yadadri Bhuvanagiri district. With a storage capacity of 2,500 metric tonnes, this facility will enable farmers to scientifically store their agricultural produce and secure favorable prices, aligning with the state government's commitment to farmer welfare. PTC/ YB 5

**YUVA BHARAT:** Under the Central Government's Mera Yuva Bharat initiative, Medak District Youth and Sports Officer Ranjith Reddy announced the recruitment of volunteers aged 18–29 with a minimum 10th-grade qualification. Selected candidates will lead awareness campaigns on health and literacy for a two-year tenure with a ₹5,000 monthly stipend. Interested applicants can contact the Siddipet office at 9650889829. PTC/MDK 6



**PACS:** The swearing-in ceremonies for the new governing bodies of Primary Agricultural Credit Societies (PACS) across seven mandals in Alair constituency, Yadadri Bhuvanagiri district, were held today. Government Whip and Alair MLA Beerla Ilaiah attended as the chief guest, urging the new panels to strengthen the cooperative sector by ensuring transparent delivery of loans, fertilizers, and procurement services to farmers. PTC/YB 6

**DRUG RULES;** The Central Government has amended the Drugs Rules, 1945, removing licensing exemptions under Schedule K for formulations with over 12% ethyl alcohol exceeding 30ml to prevent their misuse as intoxicants. NSD 3

**PM-AUS:** Concluding his visit, Prime Minister Narendra Modi thanked Australian Prime Minister Anthony Albanese and its citizens for their hospitality, noting that the outcomes strengthened bilateral ties and opened new cooperation avenues to benefit both nations globally. NSD 4

**ENERGY:** New and Renewable Energy Minister Pralhad Joshi today said that clean energy met over 50 percent of the country’s electricity demand for the second time. In a social media post, Mr Joshi said that renewable sources contributed 50.2 percent of the power supply on the 6th of this month. The Minister called this a testament to the growing strength and reliability of India’s

Clean Energy ecosystem. He said that under the leadership of Prime Minister Narendra Modi, India continues to power sustainable growth with speed and determination. NSD 7

**PM VISIT:** Prime Minister Narendra Modi concluded his historic state visit to Australia, strengthening the bilateral Comprehensive Strategic Partnership before departing for New Zealand. Key outcomes included fast-tracking Comprehensive Economic Cooperation Agreement negotiations, finalising an arrangement for Australian uranium supply to India, and adopting a maritime security roadmap for a free Indo-Pacific. The visit featured a massive diaspora rally at Marvel Stadium, bipartisan support from the opposition, and the launch of a sports collaboration roadmap at the Melbourne Cricket Ground. Additionally, a major breakthrough confirmed the Australian Big Bash League will open its season in Chennai this December. NSD 9



**WHATSAPP:** Social media platform WhatsApp has submitted its reply to Government regarding rollout of the Usernames feature. Sources at the Ministry of Electronics and Information Technology have said that the the response was received last night from the Meta owned social media platform and is currently under examination. NSD 5

**BONALU:** Minister Konda Surekha chaired a coordination meeting at Golconda Fort for the Ashada Bonalu festival, starting July 16, highlighting Hyderabad's secular spirit and cultural heritage. She directed various departments—including GHMC, police, electricity, and health—to ensure seamless coordination for the millions of expected devotees. The Minister ordered robust arrangements for traffic management, parking, barricading, continuous power supply, and comprehensive sanitation, emphasizing the deployment of mobile toilets, drinking water stations, and round-the-clock medical camps with 108 ambulances. Special attention was mandated for the safety of children, the elderly, and pregnant women. Additionally, a dedicated police control room will monitor safety. Minister Surekha, who also released the festival poster and brochures, prayed for Telangana's prosperity during her temple visit. DESK 12

**KALESHWARAM:** BJP MP Eatala Rajender addressed a press conference in Hyderabad, stating that he does not speak based on scripts written by others as he is self-guided. Criticizing cheap remarks made against him regarding the Kaleshwaram project, he urged politicians not to play with people's lives. Highlighting his long history of fighting against water discrimination, he noted that the government failed to act despite El Nino warnings. He emphasized that the

Chief Minister is responsible for providing water to farmers and suggested consulting retired engineers regarding the utilization of the Annaram and Sundilla barrages to protect crops from drying up. DESK 9

**NIRMAL:** Nirmal District Additional Collector B. Venkateswarlu stated that sarpanches play a crucial role in rural sanitation during a comprehensive development planning training program in Taroda. He urged sarpanches and panchayat secretaries to efficiently monitor segregated waste collection to ensure clean villages. PTC/ NRML 5



**KTR:** BRS Working President KTR inaugurated the India Chip Design Headquarters of semiconductor firm Kandou AI in Kondapur, Hyderabad. The new facility will serve as a key engineering hub for advanced semiconductor design, high-speed connectivity, and next-generation AI systems. KTR credited Hyderabad's rise as a deep-tech destination to far-sighted policies, noting the center will boost high-level employment. Kandou AI CEO Srujan Linga praised the city's talent pool, stating the hub strengthens their global engineering network. DESK 7

**BANDI:** BJP leader Bandi Sanjay Kumar strongly criticized the Congress government on X, accusing it of protecting Owaisi's college from HYDRAA demolitions despite visible lake encroachment. He questioned whether the government suffers from poor vision or a lack of political will, suggesting party workers hold free eye camps for Congress leaders. Criticizing changing FTL boundaries based on political convenience, Sanjay condemned the government's dual standards and demanded equal law enforcement for both the poor and the powerful. DESK 7

**SCCL:** The Singareni Collieries Company Limited (SCCL) earned national recognition as five of its mines, including RK New Tech, RK-6, and Khairaguda opencast in Mancherial district, achieved a 5-star rating for 2024–25. Selected among 50 winners nationwide, these mines excelled in safety, labor welfare, and environmental protection.PTC/MNCL 5

**CM:** Chief Minister Revanth Reddy attended the massive Rythu Aashirwada Sabha in Jagannadhapuram, Khammam district, where he credited the region as the heart of his political growth. From the venue, he released ₹1,009.15 crore in Rythu Bharosa funds directly into the accounts of 1.44 lakh farmers and distributed electronic pattadar passbooks. Addressing the gathering, the Chief Minister recalled the political shift in July 2023 when Ponguleti Srinivas Reddy joined the Congress party, sparking an initial wave of public support. He noted that the huge

turnout underscored the public's continued determination to completely reject the BRS party. PTC/KMM 9



**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka stated that the Congress government is empowering women by allocating ₹1 lakh crore over five years and providing ₹67,000 crore in interest-free loans. He added that under the Rythu Aashirwada Sabha, ₹1,009 crore was released today for farmers holding 9 to 54 acres. Also Minister Ponguleti Srinivas Reddy stated that the people's government is prioritizing welfare and farmers. He highlighted providing 71,000 government jobs in two years, with 20,000 more coming. He also announced that standard Bhudhaar cards with maps will be issued within two years. PTC/KMM 8

**HEADLINES**

1. Prime Minister Narendra Modi Concludes Historic Australia Visit, Boosting Strategic Ties Before Departing for New Zealand
2. Chief Minister Revanth Reddy Releases ₹1,009 Crore Rythu Bharosa Funds at Massive Khammam Rally
3. Bandi Sanjay Slams Congress Government Over Alleged Protection of Owaisi's College From Demolition
4. Minister Konda Surekha Reviews Ashada Bonalu Preparations, Applauds Hyderabad's Secular Spirit.

**ORDER**

PM VISIT - PM AUS - CM – BHATTI – KTR – ENERGY – SATAVAHANA –

**BREAK**

BANDI – BONALU – KALESHWARAM – SANJAY JAJU - NIRMAL – SCCL – PACS – YADADRI – YUVA BHARAT - WHATSAPP – DRUG RULES - OTHER ITEMS IF ANY….